క్లుప్తంగా

6న ఫుడ్ ఫెస్టివల్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో ఈ నెల 6న స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ లింగస్వామి శనివారం తెలిపారు. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతం నిమిత్తం మహిళా సంఘాలచే తయారు చేయించబడిన ఎస్‌హెచ్‌జీ ప్రొడక్ట్స్, స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. సాయంత్రం 4గంటల నుంచి 7.30గంటల వరకు అంగడి బజార్‌లో ఈ ఫుడ్ ఫెస్టివల్ జరుగుతుందని తెలిపారు.

వీధి దీపాలకు విరాళం

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా ముత్యాలమ్మ ఆలయం వద్ద వీధి దీపాల ఏర్పాటు కోసం రూ. లక్ష విరాళాన్ని మాజీ సర్పంచ్, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి శనివారం అందజేశారు. పది విద్యుత్ స్తంభాలు, దానికి సంబంధించిన వైరు, ఇతర మెటీరియల్ తెప్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా చెక్క వెంకటేష్

ఆలేరురూరల్: ఆలేరు మండలానికి చెందిన చెక్క వెంకటేష్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రెండవ సారి నియామకమయ్యారు. ఈమేరకు జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి శనివారం స్థానికంగా ఆయనకు నియామకపత్రం అందజేశారు.

రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు సన్మానం



రమేష్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మోత్కూరు : మోత్కూరుకు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ జినుకల రమేష్‌ను శనివారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. భారత సైన్యంలో సుమారు 22 సంవత్సరాలు సేవలు అందించి గత నెల 31న రాజస్థాన్‌లో విధులు పూర్తి చేసుకొని పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా స్వగ్రామానికి చేరుకున్న ఆయనను సన్మానించారు.

తల్లిదండ్రులకు పాద పూజ



పాద పూజ చేస్తున్న విద్యార్థులు

మోత్కూరు : మండలంలోని పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను శనివారం పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పిల్లలచే తల్లిదండ్రులకు పాద పూజ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ పబ్బు అరుణ, ప్రధానోపాధ్యాయుడు కమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చందన స్కూల్‌లో శనివారం కల్టివేటింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని బొమ్మలు గీశారు. ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి విజేతలకు మెడల్స్, ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, ఉపాధ్యాయులు స్వప్న, పద్మ, అర్చన, జగదీశ్వరి, కవిత, దీప పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట: కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగోని జయరాములు డిమాండ్ చేశారు. కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రలో భాగంగా శనివారం గీత కార్మిక ఉద్యమ అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, మండల అధ్యక్షుడు ఎర్ర రవీందర్, కూనూరు మల్లేశం పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

భువనగిరి : ట్రాన్స్‌జెండర్లకు అవాసం కల్పనకుగాను గరిమా గృహ షెల్టర్ హోమ్స్ నిర్వహించేందుకు 25 పడకలు ఏర్పాటు చేసేంత స్థలం ఉన్న వసతి గృహం ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ అధికారి జ్యోత్స్న శనివారం తెలిపారు. http://grants.msjc.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

మోత్కూరు మండల ప్రత్యేక అధికారిగా సురేష్

మోత్కూరు : జిల్లా గ్రామీణ అభివృద్ధి అదనపు అధికారి జి.సురేష్ మోత్కూరు మండల ప్రత్యేక అధికారిగా నియామకమయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆయన ప్రత్యేక బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేసిన మండల ప్రత్యేక అధికారి యాదయ్య గత నెల 31న పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో సురేష్‌ను కలెక్టర్ నియమించారు.

తోడునీడలా ఉండాలని చాటిచెబుతూ..



స్నేహితురాలు కుమార్తెకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందజేస్తున్న మిత్రులు (ఫైల్)

చౌటుప్పల్ : స్నేహమంటే జీవితంలో ప్రతినిత్యం తోడునీడలా ఉండాలని చాటిచెబుతున్నారు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. 1998–99 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు పదేళ్ల క్రితం వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేశారు. ఇందులో తొర్పునూరి నర్సింహగౌడ్, ఉష్కాగుల వెంకటేష్, గజం అశ్విన్‌కుమార్, ఆదిమూలం వెంకటేష్, ముప్పిడి పాండు, చిక్క శ్రీనివాస్, జోర్క నాగేష్, ఊడుగు హరికృష్ణ, మంజుల, అనిత, శోభ, స్వాతి, పద్మ, ఫౌజియాఖాన్ కీలకంగా పనిచేస్తున్నారు. ప్రతిఒక్కరూ ప్రతి నెల తమకు తోచిన విధంగా అకౌంట్‌లో జమచేయాలని నిర్ణయించారు. అలా మొదట రూ.1,80,000లను జమచేశారు. అందులో నుంచి పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్ కోసం వెచ్చించారు. ఇలా నిత్యం జమ చేస్తూ తమ స్నేహితుల్లో ఎవరికైనా ఆపద వస్తే తోడుగా నిలుస్తున్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన తమ స్నేహితురాలు ఉమారాణి మూడేళ్ల క్రితం చనిపోగా ఆమె కుమార్తె స్మైలీకి రూ.50వేలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. స్నేహితుడు జోర్క నగేష్ ఆనారోగ్యానికి గురవడంతో అతనికి రూ.30వేలు అందజేశారు. తమ స్నేహితులు మలిగె జాని చనిపోగా అతని పిల్లల పుస్తకాల కోసం రూ.20వేలు అందజేశారు.

ఆపదలో అభినవ నేస్తం

- అభినవ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన పదో తరగతి పూర్వ విద్యార్థులు
- ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న స్నేహితులు

నేడు స్నేహితుల దినోత్సవం



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న అభినవ యూత్ సభ్యులు (ఫైల్)

భూదాన్‌పోచంపల్లి: వారంతా పోచంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2007–08 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న స్నేహితులు. ఉన్నత చదువులు చేసుకొని వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. తమ సంపాదనలో కొంత భాగాన్ని ఆపదలో ఉన్నవారికి ఖర్చు చేయాలని, ఇటు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని స్నేహితులంతా నిర్ణయించుకున్నారు. 2018లో అభినవ యూత్ అసోసియేషన్ అనే వేదికను ఏర్పాటు చేసుకొని గత ఏడేళ్లుగా సుమారు 25 కుటుంబాలకు రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం అందజేసి మానవ సేవే మాధవసేవ అన్న సూక్తికి నిర్వచనంగా మారారు. అంతేకాక సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలను చేపట్టి పలువురి ప్రశంసలు అందుకున్నారు. వీరు చేస్తున్న సేవలకు గాను ఇటీవల హైదరాబాద్‌లోని ఫెడరల్ రీసెర్చ్ అండ్ రికగ్నైజేషన్ సంస్థ 'గ్లోబల్ ఎక్సలెన్స్–2025' అవార్డు అందజేసింది. వారు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో గుర్తుండిపోయేలా సుమారు రూ.3లక్షలు వెచ్చించి పాలరాతి సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు.

మేమున్నామని భరోసా..

- కరోనా లాక్‌డౌన్‌లో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న 50 పేద కుటుంబాలను గుర్తించి వారికి రూ. 80వేల విలువైన బియ్యంతో పాటు, నిత్యావసర సరుకులు, కూరగాయలు అందజేశారు.
- పోచంపల్లిలో గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్న బడుగు శివ కుమార్తెకు మెరుగైన చికిత్స కోసం రూ.37వేల విరాళాలు సేకరించి అందించారు.
- పోచంపల్లికి చెందిన నిరుపేద చేనేత కార్మికులు బత్తుల రాజేశ్వరీ చనిపోతే అనాథలైన ఇద్దరు చిన్నారుల పేరిట రూ. 25వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు.
- పోచంపల్లికి చెందిన వలందాస్ గోవర్ధన్ గొంతు క్యాన్సర్‌తో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం రూ.45వేల ఆర్థిక సాయం అందజేశారు.

స్నేహితులంతా ఒక్కటై..



నిత్యావసర సరుకులు అందజేస్తున్న సేవాదళ్ సభ్యులు (ఫైల్)

బీబీనగర్: పేదలకు తమ వంతు సేవ చేయాలనే దృక్పథంతో స్నేహితులంతా చేయి చేయి కలి పారు. బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన మోమిన్, రఘు, నర్సింహారెడ్డి, నరేందర్, నవీన్‌లు సేవాదళ్ సంస్థను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎవరూ మరణించినా బాధిత కుటుంబసభ్యులకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందిస్తూ వస్తున్నారు. ఇప్పటివరకు 100 కుటుంబాలకు సాయం అందజేశారు.

నాలుగు దశాబ్దాల స్నేహబంధం



సీవీ శ్రీనివాస్, పోరెడ్డి రంగయ్య

ఆలేరు : ఆలేరుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సీవీ శ్రీనివాస్, డాక్టర్ పోరెడ్డి రంగయ్యలు ఆలేరులోని ఎస్‌వైఎల్‌ఎన్‌ఎస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుకున్నారు. కళాశాలలో వీరిద్దరూ స్నేహితులుగా మారారు. డిగ్రీ అనంతరం ఉద్యోగ అన్వేషణలో ఎవరి దారిలో వారు పయనించారు. చివరికి చదువుకున్న కళాశాలలోనే ఇద్దరికి అధ్యాపకులుగా ఉద్యోగ అవకాశం వచ్చింది. ఐదారేళ్ల తర్వాత ఇద్దరు లెక్చరర్లుగా మళ్లీ కలుసుకున్నారు. ఇక్కడ కొంత కాలం పని చేసిన అనంతరం జనగామలోని ఏబీవీ కళాశాలలోనూ కలిసి లెక్చరర్లుగా పని చేశారు. ఇలా వీరి మధ్య స్నేహబంధం బలపడింది. 1994లో శ్రీనివాస్, 1996లో పోరెడ్డి రంగయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ప్రస్తుతం శ్రీనివాస్ నాగినేనిపల్లి ఉన్నత పాఠశాలలో, పోరెడ్డి రంగయ్య ఆలేరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. దాదాపు నాలుగు దశబ్దాలుగా ఇద్దరు స్నేహబంధాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు.

సామాజిక సేవలో ఇద్దరు మిత్రులు



విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న ఇటికాల మల్లేశం, దయాలాల్ పటేల్ (ఫైల్)

బొమ్మలరామారం : ఆయనకు బడి అంటే ప్రాణం.. తన సర్వీస్‌లో ప్రభుత్వ సెలవులు మినహా మిగతా రోజులన్నీ పాఠశాల విద్యార్థులకే అంకితం. ఆయనే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బొమ్మలరామారం మండలానికి చెందిన ఇటికాల మల్లేశం. తుర్కపల్లి మండలం గోపాల్‌పూర్‌లో ఎస్‌ఏగా పనిచేసి ఇటీవల రిటైర్డ్ అయ్యారు. ఇక్కడి పాఠశాలలో బోరు బావిని తవ్వించి మొక్కలు నాటించారు. బొమ్మల రామారం మండలంలోని గోవింద్‌తండాలో పనిచేసిన సమయంలో విద్యార్థులతోపాటు గిరిజనులకు పరిసరాల పరిశుభ్రత, ఆధునిక జీవన విధానం, విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. సోలిపేట్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు రంగులు, తరగతి గదుల గోడపై జాతీయ నాయకులు చిత్రాలను గీయించారు. చీకటిమామిడి ప్రైమరీ స్కూల్‌లో దాతల సహకారంతో రూ.50 వేల విలువైన డెస్క్ బెంచీలు, టేబుళ్లు, కుర్చీలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో స్థిర పడిన గుజరాత్‌కు చెందిన వ్యాపార వేత్త దయాలాల్ పటేల్‌తో ఇటికాల మల్లేశానికి స్నేహం ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తాను కూడా సాయం చేస్తానని దయాలాల్ పటేల్ మల్లేశంతో చెప్పడంతో ఆయన సాయంతో నోట్‌బుక్స్ పంపిణీకి శ్రీకారం చుట్టారు. గత 10 సంవత్సరాలుగా మండల వ్యాప్తంగా గల 54 ప్రభుత్వ పాఠశాలల్లోని 2800 మంది విద్యార్థులకు ప్రతి సంవత్సరం సుమారు రూ.4 లక్షలతో నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

- కలెక్టర్ హనుమంతరావు



ఆస్పత్రిలో వైద్య సేవలపై మహిళలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ హనుమంతరావు

బొమ్మలరామారం : ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని కలెక్టర్ హనుమంతరావు వైద్య సిబ్బందికి సూచించారు. బొమ్మలరామారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. సక్రమంగా మందులు ఇస్తున్నారా క్రమం తప్పకుండా హెల్త్ చెకప్‌లు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందుతుందని గర్భిణులు తప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలన్నారు. అంతకు ముందు మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. మెనుప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల ప్రాంగణంలోని అంగన్‌వాడీ కేంద్రం పరిశీలించి గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. ఆయన వెంట మండల వైద్యాధికారి సుమలత, క్రాంతి కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

మెడ క్యాన్సర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎయిమ్స్ విద్యార్థులు

బీబీనగర్: ప్రపంచ మెడ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలో జూలై 27 నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం మెడ క్యాన్సర్ శస్త్ర చికిత్స విధానాలపై అవగాహన కల్పించారు. థైరాయిడ్ క్యాన్సర్‌పై రోగులకు అవగహన కల్పించి పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో 100మందికి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అహంతెం శాంతా సింగ్, డీన్ నితిన్ జాన్, మెడికల్ సూపరిటెండెంట్ అభిషేక్ ఆరోరా, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడిన వారిపై కేసు

వలిగొండ : మండలంలోని సంగెంలో వలిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు అక్రమాలకు పాల్పడినట్లుగా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై యుగంధర్ శనివారం తెలిపారు. సంగెంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్ పన్నాల ఉమారాణి, ట్యాబ్ ఆపరేటర్ పబ్బతి శేఖర్, అసిస్టెంట్ కాసుల బాలకిషన్‌లు కేంద్రానికి ధాన్యం అమ్మడానికి వచ్చిన రైతు పన్నాల శేఖర్ రెడ్డి నుంచి 1034 బస్తాల ధాన్యం సేకరించారు. అనంతరం కొనుగోలు రిజిస్టర్‌లో 1534లుగా నమోదు చేసి 500 బస్తాల ధాన్యం డబ్బులను పబ్బతి శేఖర్, కాసుల బాలకిషన్ తల్లి కాసుల పద్మ ఖాతాల్లో జమ చేశారు. సివిల్ సప్లయ్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పన్నాల ఉమారాణి, పబ్బతి శేఖర్, కాసుల బాలకిషన్‌లపై కేసు నమోదు చేసి విచారణ చేస్తుస్తున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న సర్వే

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం రెవెన్యూ పరిధిలో బునాదిగాని కాల్వను విస్తరించేందుక అధికారులు చేపట్టిన సర్వే రెండో కొనసాగింది. కాల్వ భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథరావు శనివారం పరిశీలించారు. భూ సేకరణ వివరాలను సర్వే నంబర్ల వారీగా సమీక్షించారు. ఆయన వెంట నీటిపారుదలశాఖ ఏఈ రవినాయక్, మండల సర్వేయర్ బీక్యానాయక్, ఆర్ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి, ఉద్యనవనశాఖ అధికారి కవిత ఉన్నారు.

హెల్త్ సెంటర్ తనిఖీ

ఆలేరురూరల్: ప్రభుత్వ అస్పత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. శనివారం ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్ ఇన్‌పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, తదితర విభాగాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీఓ అనురాధ ఉన్నారు.

తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం

భువనగిరి: తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని జిల్లా సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ అధికారి జ్యోత్స్న అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శనివారం జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

వలిగొండ : మండలంలోని పొద్దుటూరు, ఏదులగూడెం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం భువనగిరి నల్గొండ ప్రధాన రహదారిలోని ఏదుళ్లగూడెం స్టేజీ వద్ద రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, దుబ్బ లింగం, భూమి బాలశంకర్, బత్తుల నరసింహ, పెద్దబోయిన భీమరాజు, తాళ్ల రవి, గడ్డం సుదర్శన్, దుబ్బ సాయి, పెద్ద బోయిన రాము, దుబ్బ బాలస్వామి, జిలకపల్లి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

భువనగిరి : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని ఎంఎస్‌ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం అధ్యక్షుడు రాజేశ్వరశర్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ అమరేశ్వరశర్మ, మహిళా కన్వీనర్ విశాలాక్షి, రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ శర్మ, ప్రచార కార్యదర్శి పరిపూర్ణాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్‌చార్యులు, కోశాధికారి అమరేశ్వర్ పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : ప్రభుత్వం వికలాంగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. శనివారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

స్కోప్ కోఆర్డినేటర్ యాదయ్యకు అప్రిషియేట్ సర్టిఫికెట్

మోత్కూరు : భువనగిరి డివిజన్ పరిధిలోని స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ టీమ్‌లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకుగాను మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన స్కోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ కురుమేటి యాదయ్య అప్రిషియేట్ సర్టిఫికెట్ అందుకున్నారు. శనివారం పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆయనకు సర్టిఫికెట్ అందజేశారు. 115 మంది బాల కార్మికులను పని నుంచి విముక్తి కల్పించడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ సిబ్బందిని, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యాన్ని పోలీస్ కమిషనర్ అభినందించారు.

హామీని నిలబెట్టుకోవాలి

ఆలేరు: ఆలేరు పట్టణంలో శనివారం మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 5న జరిగే విస్తృత స్థాయి సమావేశానికి ఉద్యమకారులందరూ తరలిరావాలని కోరారు. మొరిగాడి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అకవరపు మోహన్‌రావు, ఆర్.జనార్దన్, చెక్క వెంకటేష్, వీరేశం పాల్గొన్నారు.

ఎస్ఎఫ్‌బీఎస్ పేద కుటుంబానికి భరోసా

యాదగిరిగుట్ట: ప్రతి పేద కుటుంబానికి ఎన్.ఎఫ్.బీ.ఎస్ (జాతీయ కుటుంబ ప్రయోజన పథకం) భరోసాగా నిలుస్తుందని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ గౌడ్ అన్నారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

హద్దురాళ్లు ఏర్పాటు చేయాలి

భువనగిరి: పట్టణంలోని 700 సర్వే నంబర్‌లో హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కోరారు. శనివారం ఆర్డీఓ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారిలో పార్టీ పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, కల్లూరి నాగమణి, సభ్యులు వల్లందాసు అంజయ్య, ఈర్ల రాహుల్, లక్ష్మయ్య, శంకర్, సత్తిబాబు, కళావతి, అరుణ, భాగ్య, ఇందిరా, నజీర్, గౌషియా తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మోత్కూరు : మండలంలో అనర్హులు కల్యాణలక్ష్మి పథకం లబ్ధి పొందారని శనివారం తహసీల్దార్ జ్యోతికి సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఉన్నారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



కంటి పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి: రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి అధ్యక్షుడు పలుగుల ఆగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కంటి, దంత వైద్య శిబిరం నిర్వహించారు. అదేవిధంగా 1000 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణతోపాటు, సామాజిక బాధ్యతతో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న క్లబ్‌కు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. అంతకు ముందు కంటి, దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి తవిటి వెంకటనారాయణ, కోశాధికారి దేవేంద్రచారి, మాజీ అధ్యక్షుడు శెట్టి బాలయ్య యాదవ్, పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ హనుమంత్‌రెడ్డి, గడ్డం జ్ఞానప్రకాస్‌రెడ్డి, బాలేశ్వర్, నర్సింగ్‌రావు, సత్యనారాయణరెడ్డి, అశోక్‌కుమార్, రమేష్‌బాబు, బండారు శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

భువనగిరి: గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి మండలంలోని అనాజీపురం, నందనం, నాగిరెడ్డిపల్లి, బొల్లేపల్లి, సూరేపల్లి, రెడ్డినాయక్‌తండా, ఏటీబీ తండా, పీబీ తండాల్లో హెచ్‌ఎండీఏ ద్వారా మంజూరైన నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గ్రామాలను కలుపుతూ బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రూ. 10 కోట్లతో బొల్లేపల్లి కాల్వ నిర్మాణ పనులు చేపడుతామన్నారు. అంతకు ముందు అనాజీపురం గ్రామంలో ఓరేశ్వరం లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో పూజలు చేశారు. బొల్లేపల్లి గ్రామంలో రావి నారాయణరెడ్డి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కాంస్య విగ్రహ స్థాపనకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైజ్‌చిస్తీ, మండల కమిటీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, బ్లాక్ కాంగ్రెస్ భువనగిరి అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, డైరెక్టర్లు చిందం శ్రీనివాస్, సతీష్ పవన్, ఫక్కీర్ కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల వితరణ

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని జిబ్లక్‌పల్లి ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలకు శనివారం హైదరాబాద్‌లోని దాస్‌సేవా సమితి రూ.4లక్షల విలువైన డెస్క్ బెంచీలు, రూ.3లక్షల విలువైన ఐఎఫ్‌పీ స్మార్ట్ బోర్డు టీవీ, రూ.40వేల విలువైన గ్రీన్ బోర్డులు అందజేశారు. ఈ సందర్భంగా దాస్‌సేవా సమితి ప్రతినిధి సాయికిరణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల విద్యావికాసానికి ఇవి తోడ్పడుతాయన్నారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాస్‌సేవా సమితికి ప్రధానోపాధ్యాయుడు యాదగిరి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కలీమొద్దీన్, వెంకట్‌రెడ్డి, విజయలక్ష్మి, వేలాంగిని మేరీ, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షం

ఆత్మకూరు(ఎం): కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన ఉండి పోరాడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో సీపీఐ జిల్లా నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న బునాదిగానికాల్వ పనులను వెంటనే పూర్తి చేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శులు బొలగాని సత్యనారాయణ, చేడె చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కుసుమని హరిశ్చంద్ర, ఎండీ ఇమ్రాన్‌లను సన్మానించారు. చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సయ్య, మండల కార్యదర్శి వెంకటేశం పాల్గొన్నారు.

వైభవంగా కంఠమహేశ్వరస్వామి బోనాలు





భూదాన్‌పోచంపల్లి: ముక్తాపూర్‌లో బోనాల ఊరేగింపు



భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌లో శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి, సురమాంబదేవి బోనాల పండుగ నిర్వహించారు. మహిళలు బోనాలతో ప్రదర్శనగా వెళ్లి స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్రం, గౌడ సంఘం అధ్యక్షుడు పుట్టపాక బాలయ్య, చెన్నకేశవస్వామి దేవాలయ అధ్యక్షుడు గుండ్ల రమేశ్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ రాజమల్లేశ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు: మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం బోనాల మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ గ్రామ దేవతల వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ వెంకన్న, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యవర్గసభ్యుడు వేముల అశోక్



మాట్లాడుతున్న బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్

భూదాన్‌పోచంపల్లి: స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆ పార్టీ దళిత మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్ అన్నారు. శనివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కర్నాటి గార్డెన్స్‌లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల ఉపాధ్యక్షుడు సుర్వి శ్రీనివాస్, బోదాసు మల్లేశ్, ప్రధాన కార్యదర్శి ముద్దం హరీష్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పల్లెకాడి బస్వయ్య, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కారెడ్డి, నాయకులు గంజి బస్వలింగం, చెరుకు వెంకటేశం, గుండ్ల రాజుయాదవ్, కేసారం కృష్ణారెడ్డి, ఏలే శ్రీనివాస్, ప్రభాకర్, దామోదర్‌రెడ్డి, భగవాన్, లింగయ్య, నాగార్జున, వేణు, సతీష్, శివకుమార్, నరేందర్, రాకేశ్, యుగేందర్, చంద్రవాస్, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, లచ్చిరెడ్డి, వెంకటస్వామి, మనీష్, శ్రవన్, వెంకటేశ్ పాల్గొన్నారు.

జలనారాయణుడికి మంగళ హారతులు



జలనారాయణ స్వామికి మంగళ హారతులు సమర్పిస్తున్న అర్చకులు

భువనగిరి: పట్టణ శివారులోని స్వర్ణగిరి క్షేత్రంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రాత్రి జలనారాయణ స్వామికి మంగళ హారతులు సమర్పించారు. అంతకు ముందు ఆలయంలో స్వామి వారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్ర నామార్చన నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి తిరువీది ఉత్సవ సేవ, శ్రావణ మాసం సందర్భంగా పద్మావతి అమ్మవారికి కుంకుమార్చన చేపట్టారు.